ఆంధ్రజ్యోతి
మా అక్షరం- మీ ఆయుధం

Date: 11/12/2017
Page No: 03

# ఐఐఎంకు సొంత భవనాలు

**మూడేళ్లలో నిర్మిస్తాం: గంటా.. లోగో ఆవిష్కరణ**



మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరవు

విశాఖపట్నం/విజయనగరం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వచ్చే రెండు, మూడేళ్లలో గంభీరంలో ఐఐఎంకు సొంత భవనాలు సమకూర్చనున్నట్టు రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) లోగోను ఆదివారం ఆ సంస్థ కార్యాలయంలో మంత్రి గంటా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో, పూర్తి వసతులతో సొంత క్యాంపస్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఐఐఎం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. 20 రాష్ట్రాల నుంచి విద్యార్థులు ఈ ఐఐఎంలో చేరారని, తొలి బ్యాచ్ విద్యార్థులు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించారని, మరికొంత మంది రాష్ట్ర ప్రభుత్వ సేవల్లో పాలుపంచుకుంటున్నారని చెప్పారు. సంస్థ డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ, మేనేజ్‌మెంట్ విద్యకు విశాఖ అనుకూలంగా వుంటుందన్నారు. ఇక్కడ పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు సహకారం అందుతున్నదన్నారు. వృత్తి నైపుణ్యతను ప్రోత్సహించడంలో దేశంలో ఏపీ ముందంజలో వుందని గుర్తుచేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏపీ పలు రంగాల్లో జాతీయ సగటుకు మించి అభివృద్ధి సాధించిందన్నారు. పరిశ్రమలు, సేవలు, ఆర్థిక రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధి సాధించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఐఎం బోర్డు ఆఫ్ గవర్నర్స్ సుధీంద్ర, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇదిలా ఉంటే... రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.5 వేల కోట్లు కేటాయించారని మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అదనపు తరగతి భవనాలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పిలిచినట్లు తెలిపారు.